క్లుప్తంగా

పేదలను ఆదుకుంటాం



ఆర్థికసాయం అందజేస్తున్న విష్ణు, శివ

షాబాద్: మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని బీజేపీ నాయకులు మర్పల్లి విష్ణు, ముదిగొండ శివ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సర్దార్‌నగర్ గ్రామానికి చెందిన సాగర్ పార్వతమ్మ(60) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న విష్ణు, శివ కుటుంబీకులను పరామర్శించి రూ.5వేల నగదు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలకు ఆర్థికసాయం అందజేసి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేశ్, వినోద్ తదితరులున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండండి

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

శంకర్‌పల్లి: వర్షాకాలం నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పట్టణంలోని పలు కాలనీల్లో శుక్రవారం ఫాగింగ్ చేయించామన్నారు. ఇంటి చుట్టూ ప్రక్కల చెత్త, మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు.

వేలం వాయిదా



మున్సిపల్ కమిషనర్ వెంకన్నతో ఆరెకటిక సంఘం నాయకుల వాగ్వాదం

షాద్‌నగర్: మున్సిపల్ పరిధిలోని చికెన్, మటన్ తదితర వ్యర్థాల సేకరణ వేలం ప్రక్రియ వాయిదాపడింది. నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియకు ఆహ్వానించగా ఈ వేలానికి శుక్రవారం ఆరుగురు హాజరయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో వేలం నిర్వహించగా ఆరెకటిక సంఘం నాయకులు అక్కడకు చేరుకున్నారు. స్థానికులకే అవకాశం ఇవ్వాలని ఇతర ప్రాంతాలకు చెందిన వారికి టెండర్ అప్పగించేందుకు పైరవీలు సాగాయని ఆరోపించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ వెంకన్న వేలం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. వారం తర్వాత టెండర్ నిర్వహిస్తామని చెప్పారు.

గ్రామాభివృద్ధికి కృషి

ఎంపీటీసీ సభ్యురాలు కలమ్మ

నందిగామ: గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని నర్సప్పగూడ ఎంపీటీసీ మాజీ సభ్యురాలు ఎన్కిరాల కలమ్మ అన్నారు. శుక్రవారం ఆమె గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలమ్మ మాట్లాడుతూ.. గతంలో హెచ్‌ఎండీఏ నుంచి మంజూరైన సుమారు రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యాదగిరి, నర్సింహ, యాదగిరి, మల్లేశ్, లక్ష్మమ్మ, వెంకటయ్య, గోపాల్, అశోక్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠం భూమికి హద్దురాళ్లు పాతండి

డిప్యూటీ తహసీల్దార్ సింగ్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

షాద్‌నగర్: మున్సిపల్ పరిధిలోని సోలీపూర్ శివారులోని గ్రామకంఠం భూములను కాపాడాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు వారు డిప్యూటీ తహసీల్దార్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 1, 102లో గ్రామ కంఠ భూమి ఉందని.. సర్వే చేయించి హద్దురాళ్లను పాతాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో జంగయ్య, నర్సింహ, వెంకటేశ్, శ్రీశైలం,శివకుమార్, సోమ్లా నాయక్, రాము నాయక్, బాబు నాయక్, శ్రీహరి, మహేశ్, అనిల్‌కుమార్, నర్సింహ తదితరులున్నారు.

తాగునీరు వృథా

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని హిమాయత్‌నగర్‌లో సాయిబాబా ఆలయం ఎదుట తాగునీటి పైపు పగిలి నీరంతా వృథా అవుతోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వారం రోజులు అవుతున్నా ప్రత్యేక పాలన అధికారులు, పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని హిమాయత్‌నగర్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

పట్టుకోండి చూద్దాం!

- నంబర్ ప్లేట్ లేకుండానే రోడ్లపైకి వాహనాలు
- చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న దుండగులు
- పోలీసులకు సవాల్‌గా మారిన సమస్య





నంబర్ ప్లేట్‌లేని వాహనాలు

కేశంపేట: నిబంధనలు పాటించని వాహన యజమానుల పైన చర్యలు తప్పవు... నంబర్ ప్లేట్లు స్పష్టంగా కనిపించాలి... వాహనాలపై ఇష్టానుసారంగా పేర్లు రాయించుకోవద్దు అని ట్రాఫిక్ పోలీసులు, పోలీసులు, ఆర్‌టిఓ అధికారులు ఎంత హెచ్చరిస్తున్నా వాహనదారులు పట్టనట్టే వ్యవహరిస్తున్నారు. పట్టుకోండి చూద్దాం.. అంటూ అధికారులకే సవాల్ విసురుతున్నారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బైక్ నంబర్ ప్లేట్లు స్పష్టంగా లేకుండా వాహన యాజమానులు ఇష్టానుసారంగా నడుపుతున్నారు. తమ వాహనాలకు ఎలాంటి పత్రాలు లేకున్నా రోడ్లపైకి వచ్చేస్తున్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలతో పాటు, వాహనం నడిపే వ్యక్తికి లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలనే ప్రభుత్వ నిబంధన పట్టించుకునే వారేలేరు. వాహనం యొక్క నంబర్ ప్లేట్‌లను నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారం పెట్టుకునేవారు కొందరైతే, అసలు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపేవారు మనకు రోడ్లపైన నిత్యం కన్పిస్తుంటారు. ఇలాంటి వాహనాలతో ప్రమాదాలు జరిగినప్పుడు వారిని గుర్తించడం కష్టమవుతోంది. డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా, త్రిబుల్ రైడింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటారని తెలిసినా వాహనదారుల్లో మార్పు రావడం లేదు. దీంతో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు విలువైన ప్రాణాలు పోతున్నాయి.

కఠిన చర్యలు

నూతన చట్టాల ప్రకారం మైనర్ వాహనం నడిపినా.. లైసెన్స్ లేని వ్యక్తి వాహనం నడిపినా.. రాంగ్ రూట్లో వాహనం నడిపి ఎదుటివ్యక్తి మృతికి కారణం అయితే వాహనం నడిపిన వ్యక్తితో పాటు దాని యజమాని పైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. వాహనానికి సంబంధించిన కాగితాలతో పాటు, నంబర్ ప్లేట్‌ను స్పష్టంగా ఉండేవిధంగా వాహనదారులు చూసుకోవాల్సి ఉంటుంది. లేదంటే కఠిన చర్యలుంటాయి. ఇటీవల మండల పరిధిలోని లేమామిడి గ్రామ శివారులోని మేల్లకుంటలో గుర్తుతెలియని వ్యక్తి నంబర్ ప్లేట్ లేని వాహనం పైన వచ్చి మహిళ మెడలోంచి పుస్తెలతాడును చోరీ చేసిన విషయం విదితమే, అనంతరం సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యం ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. నంబర్ ప్లేట్ ఉంటే నిందితులను త్వరగా గుర్తించేందుకు పోలీసులకు వీలుండేది.

చర్యలు తీసుకుంటాం



నంబర్ ప్లేట్ లేని వాహనలు నడిపినా.. అర్హత లేనివారు స్టికర్లు వేయించిన కఠిన చర్యలు తీసుకుంటాం. వాహనాన్ని గుర్తించి సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటాం. వాహనదారులు నంబర్ స్పష్టంగా ప్రభుత్వం సూచించిన విధంగానే ఉంచుకోవాలి. – లింగం, ఎస్ఐ, కేశంపేట

కఠినంగా వ్యవహరించాలి



నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు రోడ్డు పైకి వచ్చినప్పుడు ప్రమాదాలు సంభవిస్తే వాహనాన్ని గుర్తించడం కష్టం అవుతుంది. అధికారులు నంబర్ ప్లేటు లేని వాహనల పట్ల కఠినంగా వ్యవహరించాలి.

– ఎస్.యాదయ్య, పాపిరెడ్డిగూడ

స్కూల్ బస్‌కు నో ఎంట్రీ!

- మా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తాం
- బస్సు అడ్డుకున్న చెర్కుపల్లి గ్రామస్తులు



చెరుకుపల్లిలో స్కూల్ బస్సును అడ్డుకున్న గ్రామస్తులు

కొందుర్గు: మండల పరిధిలోని చెర్కుపల్లి గ్రామస్తుల పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని నిర్ణయించుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న శివారెడ్డి అనే ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లిపోతారని పలువురు తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలో చేర్పించారు. దీంతో సమాచారం అందుకున్న గ్రామస్తులు యాదయ్య, జీవన్, ఆంజనేయులు, బాలమణి, నర్సమ్మ, మల్లేశ్, రమేశ్ తదితరులు శుక్రవారం గ్రామానికి వచ్చిన ప్రైవేట్ పాఠశాల బస్సును అడ్డుకుని మరో నలుగురు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. తమ గ్రామానికి ప్రైవేట్ పాఠశాల బస్సు రావద్దని పాఠశాల నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులను, ప్రభుత్వాన్ని గ్రామస్తులు కోరారు.

బీజేపీ .. రైతు పక్షపాతి



ఎంపీ డీకే అరుణను సన్మానిస్తున్న పార్టీ నాయకులు

సన్మాన సభలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

షాద్‌నగర్: బీజేపీ ప్రభుత్వం రైతు పక్షపాతిగా ఉంటుందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఎంపీగా విజయం సాధించిన తర్వాత ఆమె తొలిసారిగా జిల్లా కేంద్రానికి రావడంతో మహబూబర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, శ్రీవర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేపల్లి అశోక్‌గౌడ్, నర్సింహగౌడ్, భూపాలాచారి, మురళి, హరిభూషణ్, వెంకటేశ్ యాదవ్, చెన్నయ్య, కుర్మయ్య, శ్రీశైలం, రమేశ్, నాగరాజు చారి, రఘురాం, లష్కర్ నాయక్, మోహన్‌సింగ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, ప్రదీప్, సుధాకర్ పాల్గొన్నారు.

సీపీఐ మండల కమిటీ నియామకం



నూతన కమిటీ సభ్యులు

షాద్‌నగర్: సీపీఐ ఫరూఖ్‌నగర్ మండల నూతన కమిటీ సభ్యులను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని పెన్షనర్ల భవనంలో పార్టీ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి పాల్మాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు హాజరయ్యారు. పార్టీ మండల కార్యదర్శిగా లింగం నాయక్, సహాయ కార్యదర్శిగా పవన్ చౌహాన్, రమేశ్, రాజును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను చౌహాన్, బుద్దుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను విస్మరిస్తే ఊరుకోం



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

డీసీసీ ప్రధానకార్యదర్శి పామెన భార్గవరామ్

షాబాద్: చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పార్టీ కార్యకర్తలను విస్మరిస్తే ఊరుకునేది లేదని డీసీసీ ప్రధాన కార్యదర్శి పామెన భార్గవరామ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన షాబాద్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి చెన్నయ్య, యూత్ కాంగ్రెస్ డివిజన్ ఇన్‌చార్జి పెంటారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు పామెన నర్సింహులు, మంగలి చెన్నయ్య, పార్టీ సీనియర్ నాయకులు రవీందర్, అక్తర్‌పాషా తదితరులతో కలిసి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టకాలంలో పార్టీని నిలబెట్టి, జెండాలను మోసిన కార్యకర్తలు, నాయకులను బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కాలె యాదయ్య ఒంటెద్దు పోకడలు పోతే ఊరుకోమన్నారు. ఇటీవల మండల పరిధిలోని అభివృద్ధి కార్యక్రమానికి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సమాచారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకుడి ఇంట్లో విందుకు వెళ్లడం ఆయన పార్టీకి ఏ సంకేతమిస్తున్నారని ప్రశ్నించారు. హైకమాండ్ తీసుకునున్న నిర్ణయాలకు మేము కట్టుబడి ఉన్నాం. కానీ, పార్టీ కోసం కష్టపడ్డవాళ్లను పక్కన పెడితే సహించమన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్, పార్టీనాయకులను కలుపుకొని పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ మల్లేశ్, నాయకులు అస్మత్‌పాషా, సంతోశ్‌రెడ్డి, వేణు, బాలరాజు, వెంకట్‌రెడ్డి, యాదగిరి, బుచ్చయ్య, సత్యనారాయణరెడ్డి, కృష్ణ, రాంచందర్, వరీందర్‌రెడ్డి, నర్సింహులు, వెంకటేశ్, సుభాశ్ తదితరులున్నారు.

న్యాయం చేసేవరకు ఉద్యమం

బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఇంద్రాసేనారెడ్డి



చేవెళ్ల: కలెక్టరేట్ ముట్టడిలో బీజేవైఎం నాయకులు

చేవెళ్ల: నిరుద్యోగులకు న్యాయం జరిగేవరకు ఉద్యమిస్తామని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఇంద్రాసేనారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం బీజేవైఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. మా ఉద్యోగాలు మాకు కావాలంటూ ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేవైఎం ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ ధర్నాలో బీజేవైఎం నాయకులు మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్, అభిలాష్, గణేశ్, నరేశ్, రాజశేఖర్, శ్రీపతి తదితరులు ఉన్నారు.

అరెస్ట్‌లతో ఉద్యమం ఆగదు

షాబాద్: అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కూతురు మహేందర్, మండల అధ్యక్షుడు దాదె మహేశ్ అన్నారు. నిరుద్యోగ ర్యాలీ నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న బీజేవైఎం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రూప్–2,3 పోస్టులను పెంచాలని డిమాండ్ చేశారు. టీజీపీఎస్సీపైనున్న సీబీఐ కేసును తక్షణమే పరిష్కరించాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రూ.5లక్షల విద్య భరోసా కార్డును ఇవ్వాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై శిక్షణ



మాట్లాడుతున్న భారతిరత్నం

షాబాద్: అంగన్‌వాడీ కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్ భారతి రత్నం అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశం మందిరంలో షాబాద్, తాళ్లపల్లి క్లస్టర్‌ల అంగన్‌వాడీ టీచర్లకు సెంటర్ల నిర్వాహణపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భారతిరత్నం మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలమేళా, ప్రజల బాగస్వామ్యం గురించి వివరించారు. పూర్వ ప్రాథమిక విద్యా కరదీపిక, ప్రియదర్శిని వంటి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రమాదేవి, శ్రీలక్ష్మీ, సృజన, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

వ్యసనాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

చేవెళ్ల సీఐ భూపాల్‌శ్రీధర్



చేవెళ్ల: యువతకు అవగాహన కల్పిస్తున్న సీఐ భూపాల్ శ్రీధర్

చేవెళ్ల: సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని దామరగిద్దలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌తో మోసపోవద్దన్నారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరించినా.. వ్యసనాలను ప్రోత్సహించినా వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.

వ్యసనాలకు బానిసలు కావొద్దు: సీఐ వీరబాబు

శంకర్‌పల్లి: యువత డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని మోకిల సీఐ వీరబాబు సూచించారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని జన్వాడ, కొండకల్ గ్రామాల్లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నతంగా ఎదగాలని సూచించారు. సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కోటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఐ, ఎస్‌ఐలకు ఘన స్వాగతం



సీఐ, ఎస్‌ఐతో కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల: చేవెళ్ల ఠాణాకు నూతనంగా వచ్చిన సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ పామెన నాయకులు కలిశారు. ఈ మేరకు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. మాజీ సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, సత్తయ్య, మండల కార్యదర్శి గోపాల్, నాయకులున్నారు.

సమస్యలు తలెత్తకుండా చర్యలు

నందిగామ మండల ప్రత్యేకాధికారి నీరజ



నీరజను సన్మానిస్తున్న ఎంపీడీఓ సుమతి తదితరులు

నందిగామ: నందిగామ మండల ప్రత్యేకాధికారిణిగా హార్టికల్చర్ జిల్లా అధికారిణి నీరజ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ.. మండల పరిధిలోని సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేకాధికారి ఉండటంతో సాధ్యమైనంత వరకు సమస్యలు రాకుండా చూసుకుంటారన్నారు. ప్రత్యేకాధికారి, గ్రామ కార్యదర్శితో పాటు ఎంపీఓ, ఎంపీడీఓలు సైతం గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. అనంతరం ఎంపీడీఓ సుమతి ప్రత్యేకాధికారిణిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గిరిరాజ్, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

ప్రభుత్వ జోక్యం అవసరం



నిరసన తెలుపుతున్న టాస్ బృందం, విద్యార్థులు

శంకర్‌పల్లి: పాఠశాల, కళాశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య(టాస్) అధ్యక్షురాలు మానస అన్నారు. శుక్రవారం టాస్ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మానస మాట్లాడుతూ.. మండల పరిధిలోని సంకేపల్లి, అంతప్పగూడ, మాసానిగూడ, పర్వేద గ్రామాలకు బస్సు సౌకర్యం లేక వందలాది మంది విద్యార్థులు ప్రైవేటు వాహనాల్లో అధిక ఛార్జీ చెల్లించి పాఠశాల, కళాశాలలకు వెళ్తున్నారని, అధికారులు స్పందించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు చెల్లించకపోవడంతో కళాశాలల్లో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సమాఖ్య సభ్యులు పావని, భవ్య, రుచిత, ఎంపీఎఫ్ నాయకులు ఆశీర్వాదం, నాగమణి, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాదేశిక సభ్యులకు సన్మానం

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట, హాజిపల్లి ఎంపీటీసీ సభ్యుడు కావలి శ్రీశైలంను శుక్రవారం ఆయా గ్రామాల్లో ఘనంగా సన్మానించారు. ఐదేళ్ళ పదవీ కాలం ముగిసిన సందర్భంగా ఎంపీటీసీ శ్రీశైలంను ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో నాయకులు, గ్రామ పంచాయితీ అధికారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

కొందుర్గు: ఎంపీటీసీల పదవీకాలం ముగిసిన సందర్భంగా శుక్రవారం మండలపరిషత్ కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. ఎంపీఓ లాలయ్య ఆధ్వర్యంలో జెడ్పీటీసీ రాగమ్మ, ఎంపీపీ జంగయ్య, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, ఎంపీటీసీలు మంజుల, దేవమ్మ, ఇస్తారమ్మ, రాజులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవలే ఉద్యోగ విరమణ చేసిన ఎంపీడీఓ ఆంజనేయులు సన్మానించారు. రామకృష్ణ, మానయ్య, అంజిరెడ్డి, మల్లేశ్ గౌడ్ పాల్గొన్నారు.



షాద్‌నగర్ రూరల్: ఎలికట్టలో శ్రీశైలంను సన్మానిస్తున్న నాయకులు



కొందుర్గు: సన్మానం అందుకున్న ఎంపీటీసీలు